జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:

మెదక్ జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 1వ తేది నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతిలేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజాధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈవిషయంలో సహకరించాలని తెలిపారు.

ఉపాధి కూలీలకు నీటి సౌకర్యం కల్పించాలి

మునిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:

గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామి పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.కుమార్ డిమాండ్ చేశారు. వేసవి కాలంలో ఎండిపోతున్నందున కూలీలకు దప్పిక అయినప్పుడల్లా గొంతులను తడార్చుకునేందుకు పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు కనీసంవేతనం రోజుకు 600 రూపాయలు చెల్లించాలన్నారు. సంవత్సరంలో 2వందల రోజులు పనికల్పించాలన్నారు. గడ్డపార, తట్ట, మెడికల్ కిట్, టెంట్, మంచినీటి సౌకర్యం అందుబాటులోఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లాఅధ్యక్షులు శంకర్‌నముదిరాజ్

సిద్ధిపేట అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:

కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డిని సోమవారం హైదారాబాద్‌లోని నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అనంద్‌గౌడ్, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్‌లను జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్‌ముదిరాజ్ మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నట్లు శంకర్ ముదిరాజ్ తెలిపారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపి, ఎమ్మెల్యే



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్, మార్చి 31, ప్రభాతవార్త:

రంజాన్ సందర్భంగా నారాయణఖేడ్ పట్టణం పరిధిలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం లను జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డిలు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్‌శెట్కార్, పిసిసి సభ్యులు కె.శ్రీనివాస్, ముస్లింలు తదితరులు ఉన్నారు.

రేపు కంకోల్‌కు మంత్రి రాక

మునిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:

మండలపరిధిలోని కంకోల్‌గ్రామానికి ఏప్రిల్ 2న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర్ హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్ పేర్కొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు కంకోల్‌లోని అభిషేక్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఈద్‌మిలాప్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు, వేడుకలకు మంత్రి దామోదర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ముస్లింలు, కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని సతీష్ మండల ప్రజలకు సూచించారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన తెలుపుతున్న ముస్లింలు

కొండాపూర్, మార్చి 31, ప్రభాతవార్త:

వక్ఫ్ సవరణ బిల్లు పేరుతో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా, అన్యాయంగా పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకొచ్చి జెపిసికమిటీ పేరుతో డ్రామాలు ఆడుతుందని ముస్లిం మతపెద్దలు ఆరోపించారు. సోమవారం రంజాన్ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు అనంతసాగర్ గ్రామంలో ఈద్గాలో ప్రార్థనల అనంతరం నల్లరిబ్బన్‌లు ధరించి కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పేరుతో వక్ఫ్ ఆస్తులను కాజేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ఇది హేయమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు అమీనొద్దీన్, ముస్లింపెద్దలు వహీద్, జలీల్, అజీమ్ పాష, మోహిన్, మహమూద్, చాంద్ పాషా, ఆయాజ్ తదితరులు ఉన్నారు.

ఢిల్లీ పోరు గర్జనకు బయలుదేరిన బిసిసంఘం నేతలు

ఢిల్లీ పోరు గర్జనకు బయలుదేరి వెళ్తున్న జిల్లా బిసి సంఘం నేతలు

వెల్దుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:

ఢిల్లీలోని బిసి పోరు గర్జనకు మెదక్ జిల్లా బిసిసంఘం నేతలు పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. తెలంగాణసర్కారు బిసిలకోసం ప్రవేశపెట్టిన 42శాతం రిజర్వేషన్‌లబిల్లును పార్లమెంటు లో ప్రవేశపెట్టాలని, తరతరాలుగా అగ్రవర్ణాల చేతిలో బిసిలను ఓట్లువేసే యంత్రాలుగా, జెండా మోసే కూలీలుగా మార్చారని, ఇప్పటికైనా చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. మెదక్ జిల్లావ్యాప్తంగా సుమారు 100మంది బిసి ప్రతినిధులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలో మెదక్‌జిల్లా బిసి వైస్‌ప్రెసిడెంట్ చిన్నలింగు మళ్ళీ ఖార్జున్ గౌడ్, బిసిసంఘం సెక్రటరీ యాదగిరి యాదవ్, బిసిసంఘం నర్సాపూర్ ఇన్‌ఛార్జి నరేందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి, సర్పంచ్ రమేష్, సమంత్ తదితరులు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 31, ప్రభాతవార్త:

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడివుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.సోమవారం గజ్వేల్‌పట్టణంలోని స్థానికవిలేకరులతోమాట్లాడుతూ యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆదేశాలతో నాటిప్రధాని మన్మోహన్‌సింగ్ ఆహారభద్రతచట్టం అమలు చేయగా, నేడు రాష్ట్రంలోని పేదలందరికీ సన్నబియ్యం పంపిణీచేపట్టడం కాంగ్రెస్‌ప్రభుత్వంఘనత అన్నారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వెట్టిచాకిరీ విముక్తిపథకం, కూడు, గుడ్డ, గూడు లక్ష్యంతో పేదలను తీర్చిదిద్దినట్లు స్పష్టంచేశారు.సామాజికన్యాయం లక్ష్యంగా రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ఆర్థికాభివృద్ధికోసం కృషిచేస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూలేనివిధంగా అర్హులైన పేదలం దరికీ తెల్లరేషన్‌కార్డులద్వారా త్వరలోనే సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మతీన్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:

యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో సమర్థవంతంగా అమలుచేసే దిశగా ముందుకు పోతున్నట్లు జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సోమవారం హవేలీఘనపూర్ మండలకేంద్రంలోని మీసేవ సెంటర్లో రాజీవ్ యువ వికాసం పోర్టల్‌ను కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించారు. స్వయంగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకునే విధా నాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిసి,ఎస్సి,ఎస్టి మైనారిటీ యువతీయువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈపథకానికి సంబంధించి ఇప్పటివరకు హవేలీఘనపూర్ మండలంలో 68దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈపథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంతవ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవ చ్చని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో సుమారు 75రకాలయూనిట్ల ఏర్పాటుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతీయువకులు టిజిఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడివో, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్‌కు అందచేయాలని తెలి పారు. జిల్లాకు చెందిన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై, పరిమిత ఆదాయ వనరులు గల బిసి, ఎస్టి, ఎస్సి, మైనారిటీ యువత రేషన్, పాన్ కార్డు, ఫోన్ నెంబర్, ఫొటో, ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ ఏప్రిల్ 5వరకు ఉందన్నారు.

మీసేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

విపత్తు ప్రతిస్పందనను బలోపేతం చేసే ఆపదమిత్ర పథకం

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

అదనపుకలెక్టర్ నగేష్ చేతులమీదుగా సర్టిఫికెట్‌ను అందుకుంటున్న ఆపదమిత్ర జ్యోతి

మెదక్ రూరల్, మార్చి 31 ప్రభాతవార్త:

యువ ఆపదమిత్ర పథకం రాష్ట్రంలో విపత్తు ప్రతిస్పందనను బలోపేతం చేయడంలో దోహదపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో టిఎన్జీవో కార్యాలయంలో 200మంది వాలంటీర్లకు ఈనెల 3వతేదీ నుండి 31వ తేదీ వరకు 12రోజుల పాటు శిక్షణ ముగింపు సమావేశానికి సోమవారం అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వ పథకం అయినటువంటి ఆపదమిత్ర పథకంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైప రీత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి, వాటి నుండి ప్రజల ప్రాణాలను, వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన పూర్తిగా అవగాహన పొందా రన్నారు. ఈశిక్షణ కోసం 200 మంది వాలంటీర్లను రెండు బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి టిఎన్‌జివో భవన్, ప్రభుత్వ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలోగల సెమినార్ హాల్లో శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణ సమయంలో వాలంటీర్లకు ఉచితంగా భోజన సదుపాయం, వసతి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, మత్స్య శాఖ, ఇరిగేషన్, మెప్మా శాఖలకు చెందిన ఉద్యోగులు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, మహిళా సంఘాల వారు, యువతీయువకులు ఈశిక్షణలో వాలం టీర్లుగా శిక్షణ పొందారని వివరించారు. శిక్షణ పూర్తి చేసిన ఆపద మిత్ర వాలంటీర్లకు అదనపు కలెక్టర్ నగేష్ సర్టిఫికేట్‌లను అందించినారు. ఈకార్యక్రమమలో ఆపద మిత్ర రాష్ట్ర నోడల్ అధికారి గౌతమ్, జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజాలో పెరిగిన చార్జీలు

చౌటకూరు, మార్చి 31, ప్రభాతవార్త:

తాడ్దాన్‌పల్లి శివారులో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా చార్జీలు పెంచారు. పెరిగిన టోల్‌ప్లాజా రేట్లను ఏప్రిల్ 1వ తారీఖు నుంచి వాహనచోదకుల నుంచి వసూలు చేయనున్నారు. భారత్‌మాల పరియోజనపథకం కింద మూడేళ్ల క్రితం సంగారెడ్డి-నాందేడ్, అకోఆ 161వ జాతీయ రహదారిని నలుగులైన్లుగా విస్తరిం చారు. ఎన్‌హెచ్ 65 కందినుంచి కామారెడ్డి జిల్లా జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తెలంగాణరాష్ట్ర సరిహద్దు వరకు రహదారిని నిర్మించారు. తాడ్దాన్‌పల్లివద్ద ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద వాహనచోదకుల నుంచి టోల్ ప్లాజాను వసూలు చేస్తూ వస్తున్నారు. టోల్ ప్లాజా వద్ద ప్రతి సంవత్సరం టోల్ చార్జీలను పెంచుతూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) కేంద్ర ఉపరితలరవాణా మంత్రిత్వశాఖ ఉత్త ర్వులు జారీ చేసింది. టోల్ చార్జీలను వివరిస్తూ ఉత్తర్వులు జారీచేయడంతో పాటు సవరించిన ధరల పట్టికను ప్లాజా వద్ద ఏర్పాటు చేశారు. 20 కిలోమీటర్ల పరిధిలోకివచ్చే లోకల్ పాస్ చార్జీలు ఇంతవరకు 340 రూపాయలు ఉండగా సవరించిన ధరల ప్రకారం 350రూపాయలుగా నిర్ణయించారు. ఒకకారు, జీపు, వ్యాయన్, ఎల్ఎంవి వాహనాలకు 5రూపాయలను అదనంగా పెంచారు. అన్నిరకాల వామనాల రాకపోకలకు టోల్ చార్జీలను సవరించి వసూలు చేయనున్నారు. ఇదిలా ఉండగా కామారెడ్డిజిల్లాలో ఇదే జాతీయరహదారిపై ధర్మారం వద్దగల టోల్ ప్లాజాలో సైతం సవరించిన టోల్ చార్జీలను వసూలు చేస్తారు.

తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా దృశ్యం

వలసవాదులకే 'ఆత్మ' కమిటీ పదవులు..!

-డైరెక్టర్ల నియామకంలో వలసవాదులకే ప్రాధాన్యం

-హత్నూర మండలంలో భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

హత్నూర, మార్చి 30, ప్రభాతవార్త:

ఆత్మకమిటీ డైరెక్టర్‌ల నియామకం ప్రకటన వెలువడిన అనంతరం హత్నూర మండలంలోని కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు,కార్యకర్తలు,పార్టీబాధ్యుల తీరుపట్ల భగ్గుమంటు న్నారు. జోగిపేట ఆత్మకమిటీని చైర్మన్ టి.మల్లారెడ్డితో పాటు24మంది డైరెక్టర్లతో కమిటీని ఏర్పాటుచేశారు. ఇందులో హత్నూరమండలంనుంచి నలుగురు సభ్యులను డైరెక్టర్లుగా నియమించిన సంగతి తెలిసిందే. ఇంకా వీరు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉన్నది. పదిసంవత్సరాలు, 20సంవత్సరాలనుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన పార్టీ కార్యకర్తలను కాకుండా వలసవాదులను డైరెక్టర్లుగా నియమించారని వారు అధిష్ఠానం నాయకులపై తీవ్రంగా మండిపడుతున్నారు. పార్టీ అధికారంలో లేకపోయినా ఒడిదుడుకులను ఎదుర్కొని ఇబ్బం దులను ఎదుర్కొని, ధర్నాలు రాస్తారోకోలుచేసి, పార్టీ అభివృ ద్ధికి పాటుపడి, పోలీసు కేసులకు వెనుకాడకుండా పార్టీనే నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలకు పార్టీ నాయకులు నిండా ముంచారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఆత్మ కమిటీలో నియమించిన నలుగురు డైరెక్టర్లలో ముగ్గురు వలస వాదులేనని,వారు పార్టీఅభివృద్ధికి కృషిచేసిన దాఖలాలులేవని, రాబోయే ఎన్నికలలో వాళ్ళు పార్టీలో ఉంటారో ఉండరో కూడా నమ్మకంలేని వారిని డైరెక్టర్లుగా నియమించారని కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. భజనచేసేవారినే అందలమె క్కించారని, పార్టీగురించి కష్టపడ్డ కార్యకర్తలను పూర్తిగా విస్మ రించారని,, కనీసం పరిశీలనలోకి కూడా తీసుకోకుండా పార్టీ కార్యకర్తల నిర్ణయానికి వ్యతిరేకంగా డైరెక్టర్ల నియామకం చేశారని పలువురు అసలైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పార్టీనాయకులను నమ్ముకుంటే తన భవి ష్యత్తు అంధకారమేనని, నాయకులను నిలదీసే సమయం ఆసన్నమైందని, కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల నిరసనలు ఎదుర్కొనకతప్పదని పలువురునాయకులు హెచ్చ రిస్తున్నారు. పార్టీ నాయకుల నిర్ణయం హత్నూర మండలంలో పార్టీని అధఃపాతాళానికి తీసుకెళ్తుందని అనడంలో సందేహం లేదని వారు పేర్కొంటున్నారు. డైరెక్టర్లుగా నియామకమైన పైసాని విజయలక్ష్మి, సురేందర్‌రెడ్డిలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగాపనిచేశారని, పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారని, మరో డైరెక్టర్ ఆసిఫ్ గత బిఆర్ఎస్ హయాంలో మండల కోఆప్షన్‌మెంబర్‌గా పనిచేసి, అసెంబ్లీ ఎన్నికలముందు పార్టీలోచేరాడని ఇలాంటివారిని,డైరె క్టర్లుగా నియామకంచేసి, అసలైన కార్యకర్తలను విస్మరించారని ఆరోపిస్తున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు అవమానాలు ఎదుర్కొన్న తాము, అధికారంలో పార్టీ ఉన్నప్పటికీ సరైన న్యాయం పొందలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేస్తు న్నారు. పార్టీ ముఖ్యనాయకుల తీరుమారకుంటే మండలంలో కాంగ్రెస్‌పార్టీ భవిష్యత్తు అంధకారమేనని అసలైన కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. డైరెక్టర్ నియామక ప్రకటన అనంతరం పార్టీనాయకులకు మండలకార్యకర్తలు ఫోన్లుచేస్తూ నిలదీస్తు న్నట్టు సమాచారం. పార్టీనాయకులు సరైనసమాధానం ఇవ్వ లేకపోతున్నారని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తెలిపారు.

మండలంలో ఆగని మొరం మాఫియా ఆగడాలు

-ప్రభుత్వ ఆదాయానికి గండి-పట్టించుకోని అధికారులు

ట్రాక్టర్‌లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న దృశ్యం

రాయికోడ్, మార్చి 31, ప్రభాతవార్త:

మండలంలోని మొరం మాఫియా ఆగడాలు అడ్డుఅదుపు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మూడుపువ్వులు ఆరుకాయలుగా అధికార పార్టీ నాయకులు అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారు.మండలపరిధిలోని యూసుఫ్‌పేర్ మెటల్‌రోడ్డుకు మండలకేంద్రమైన రాయికోడ్ నుండి మొరం తరలిస్తూ ప్రభుత్వాదాయానికి గండికొడుతున్నారు. రాత్రిపగలు తేడాలేకుండా అక్రమంగా మట్టినితరలిస్తున్నా అధికారులకుమాత్రం పట్టకపోవడం పలు అను మానాలకు తావిస్తోంది. అధికారపార్టీ నాయకులు అధికారుల అండదండలతో అక్రమంగా మట్టినితరలిస్తున్నా అధికారులకు పట్టడంలేదని మండలప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పోలీసు, రెవిన్యూశాఖలమధ్య సమన్వయం లేక పోవడం, అక్రమార్కులు ఆయాశాఖల అధికారులచేతులు తడుపుతూ అక్రమం గా మట్టినితరలిస్తూ రెండుచేతులా అక్రమంగా సంపాదించుకుంటున్నారు.పట్టా భూమి, ప్రభుత్వభూమి ఏదైనాసరే అక్రమార్కులకు మట్టికనిపిస్తేచాలు అక్ర మంగా టిప్పర్లు,జెసిబిలసహకారంతో అక్రమంగామట్టిని తరలించుకుపోతు న్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వాదాయానికి గండికొడుతూ అక్రమంగాతరలిస్తున్న మట్టిదందాను అడ్డుకోవాల్సిన అవసరముందని ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదు.

మసీదులో అగ్నిప్రమాదం

దగ్ధమైన దట్టీలు, కర్రలు ఇతర సామాగ్రి

పెద్దశంకరంపేట, మార్చి 31, ప్రభాతవార్త:

మండలపరిధిలోని మల్కాపూర్‌లోని మసీదులో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో సుమారు రూ.50వేల ఆస్తినష్టం సంభవించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో ఉంచిన మొహర్రంకు సంబంధించిన దట్టీలు, కర్రలు ఇతరసామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. రంజాన్ సందర్భంగా అగ్నిప్రమాదం జరగడంపై ముస్లింలు, గ్రామస్థులు విచారం వ్యక్తంచేశారు.

టైర్ పగిలి కారు బోల్తా.. స్వల్ప గాయాలు

చిన్నకోడూరు, మార్చి 31, ప్రభాతవార్త:

మండలపరిధిలోని మల్లారం స్టేజి రాజీవ్‌రహదారిపై కారుటైర్ పగిలి డివైడర్ ను ఢీకొట్టి బోల్తాకొట్టిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లిజిల్లా సుల్తానాబాద్ మండలకేంద్రానికిచెందిన ఎడపల్లి సాగర్‌రెడ్డి కారులో హైదారాబాద్‌కు వస్తుండగా మార్గమధ్యంలో మల్లారం స్టేజి వద్దకు రాగానే టైగర్‌పగలి డివైడర్‌ను ఢీకొట్టడంతో కారు బోల్తాపడింది. సంఘ టనలో కారులోప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలైనాయి. ఈవిషయం తెలుసుకున్న 108సిబ్బంది వెంకట్ బాధితులను చికిత్సనిమిత్తం సిద్ధిపేట ఆసుపత్రికి తరలించారు.

నాయనమ్మ మందలింపుతో యువకుని ఆత్మహత్య

నిజాంపేట, మార్చి 31, ప్రభాతవార్త:

నాయనమ్మ మందలించిందని మనస్తాపంతో యువకుడు ఉరివేసుకుని మర ణించిన సంఘటన నిజాంపేట మండలకేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈమేరకు మండలకేంద్రానికి చెందిన కమ్మరి నరసింహాచారి తండ్రి శ్రీనివాస్ (20) తనతల్లి చిన్నప్పుడేచనిపోవడంతో తననానమ్మ అయిన కమ్మరి కమలమ్మతో నిజాంపేటగ్రామంలో ఉంటున్నాడు. ఈమధ్య నాయనమ్మకి వయస్సు పైపడటంతో తాను పనిచేయడంవీలుకాక నిన్నుసాదడం నాతోకాదని ఇంకా ఎన్నిరోజులు పనిచేయకుండా ఉంటావని ఇకనుండి ఏదైనా పనిచేసుకొని బ్రతకమని తనమనుమడు అయిన నరసింహాచారిని మందలించగా దాంతో అతను మనస్తాపంచెంది క్షణికావేశంలో తన ఇంటికి ఆనుకొని ఉన్న షట్టర్లో ఉరివేసుకొని మరణించాడు. మృతుడినానమ్మ కమలమ్మ ఫిర్యాదుమేరకు నిజాంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టంనిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అడవిపంది దాడిలో మహిళకు గాయాలు

చిన్నశంకరంపేట, మార్చి 31, ప్రభాతవార్త:

అడవిపందిదాడిలో గిరిజనమహిళకుగాయాలైన సంఘటన మండలపరిధిలోని ఎస్.కొండాపూర్‌గ్రామశివారులో సోమవారంచోటుచేసుకుంది.మండలపరిధిలోని గవ్వలపల్లి తండాకుచెందిన లక్ష్మీ, దేవసూత్ లక్ష్మీ దంపతులు పనినిమిత్తం మెదక్‌వెళ్లి తిరిగి గవ్వలపల్లికి తిరిగివస్తుండగా ఎస్.కొండాపూర్ గ్రామశివారు లోకి రాగానే మార్గమధ్యంలో రాజులగుట్ట వద్ద మహిళపై అడవిపంది దాడి చేసింది. దీంతో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సిద్ధిపేట అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:

సిద్ధిపేటపట్టణంలోని కాళ్లకుంట కాలనీకిచెందిన దమ్మి శ్రీనివాస్(49) ఆది వారంరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనివాస్ తన కూతురు బాలమణిని రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో దింపి తిరిగి టివిఎస్ ఎక్స్‌ల్‌పై వస్తుండగా మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి శివారులోని బైపాస్ రోడ్డు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా తీవ్రగాయాలకు గురైనట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

వాజ్‌పేయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దీపక్‌రెడ్డి, గౌతంరావు

రాజకీయాలలో వాజ్‌పేయిది ప్రత్యేక స్థానం

బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 31,ప్రభాతవార్త: దేశ రాజకీయాలలో అటల్ బిహారీ వాజ్‌పేయికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి అన్నారు.అనంతరం బిజెపి నగర కార్యాలయంలో వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలకు సంబంధించి బండారు ప్రశాంత్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి దీపక్‌రెడ్డి, గౌతమ్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపక్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం వాజ్‌పేయ్ తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన కొనియాడారు. ఆయన గురించి ప్రతి బూత్‌లో, ప్రతి డివిజన్‌లో కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి తెలిసేలా చెయ్యాలని దీపక్‌రెడ్డి సూచించారు. అదేవిధంగా సీనియర్ నేత గౌతమ్‌రావు మాట్లాడుతూ సంకీర్ణ ప్రభుత్వాలను ఏ విధంగా నడిపించాలో నేర్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రవీణ్‌కుమార్, నేతలు నూనె బాలరాజు, మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు, కృష్ణగౌడ్, అజయ్, రాహుల్ చంద్ర, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం

ఆర్టీసిలో పదవీ విరమణ చేసిన ఆరుగురిని సన్మానిస్తున్న డిఎం

అడ్డగుట్ట, మార్చి 31 ప్రభాతవార్త: కంటోన్మెంట్ డిపోలో క్రమశిక్షణతో 35 సంవత్సరాలపాటు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలను స్ఫూర్తిగా తీసుకొని తోటి ఉద్యోగులు విధులు నిర్వహించాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్‌రావ్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిపోలో విధులునిర్వహిస్తున్న కంట్రోలర్లు బి.మల్లయ్య, బి.లక్ష్మణ్, ఏడిసి. వెంకట్‌స్వామి, కండక్టర్ బాబురాజా, డ్రైవర్లు సాహు, మధుగోపాల్ పదవీ విరమణ చేసిన సందర్భంగా సోమవారం వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీపతి క్రిష్ణ, ఎం.ఎఫ్.బాల్‌రాజ్ తదితరులు పాల్గొని పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తోటి ఉద్యోగులు శాలువాలు కల్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

మత సామరస్యానికి ప్రతీక 'తెలంగాణ'

-మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

హైదరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త: మత సామరస్యానికి తెలంగాణా రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా నిలుస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా భోలక్ పూర్ వార్డు కార్పొరేటర్ గౌస్ మొయినుద్దీన్ ఆహ్వానం మేరకు సోమవారం మేయర్ విజయలక్ష్మీ కార్పొరేటర్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేయర్‌ను సన్మానించి షిరుకుమను అందించారు.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... మత సామరస్యానికి తెలంగాణా రాష్ట్రం ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా నిలుస్తుందన్నారు, ముస్లిం హిందువులు స్నేహపూర్వకంగా ఉంటూ మతాలకు అతీతంగా స్నేహభావంతో ఉంటారని ముఖ్యంగా హైదరాబాద్ నగరం గంగా యమునా తేహజీబ్‌గా భారతంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముస్లిం హిందూ పండగలకు కలిసి మెలిసి ఉంటూ అన్నదమ్ముల జరుపుకునే వేదికగా హైదరాబాద్ నిలుస్తుందన్నారు. ఈదుల్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగకు ఆహ్వానించిన కార్పొరేటర్ గౌస్ మొయినుద్దీన్, వారి కుటుంబ సభ్యులకు మేయర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : కార్పొరేటర్

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త: మత సామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ పండుగ అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని వాల్మీకినగర్‌బస్తీలోని బీజేపీ మైనారిటీ మోర్చ సీనియర్ నాయకులు మహ్మద్ మహమూద్, సబర్మతి నగర్ బస్తిలోని బీజేపీ నేతలు రహమాత్ అలి,యాసిన్ వారి కుటుంబ సభ్యులను.. కలిసి ఏర్పాటుచేసిన రంజాన్ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, డివిజన్ బీజేపీ పూర్వ అధ్యక్షులు రత్నసాయిచంద్, పలువురు నేతలతో కలిసి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసారు.కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, శ్రీకాంత్, విఎస్‌టి. రాజు, ఎం.ఉమేష్,సత్తి రెడ్డి,సురేష్,లక్ష్మణ్ యాదవ్, నర్సింహ, భరత, సాయికుమార్, ఆనంద్‌రావు, డి.కుమార్, ధనరాజ్ పాల్గొన్నారు.

ప్రతిభచూపిన అభ్యర్థులకు సన్మానం

చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త: క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా పోటీపరీక్షల్లో విజయంసాధిస్తానని ప్రముఖ విద్యావేత్త, సిఎస్‌బి ఐఏఎస్ ఆకారమ్ డైరెక్టర్ బాలలత అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్స్ 1 మెయిన్స్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన అభ్యర్థులు కె.అనూషారెడ్డి, కొల్లిపాక కృష్ణసాయి, ఎం.శ్రావ్యతో పాటు వందలోపు ర్యాంపులు సాధించిన వారు ముప్పైమంది ఉన్నారు. సోమవారం సాయంత్రం గాంధీనగర్ లోని సంస్థ కార్యాలయంలో బాలలత సన్మానించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంస్థ నుండి భారీ సంఖ్యలో అభ్యర్థులకు ఉత్తమ మార్కులు రావడం చాలా సంతోషంగా వుండన్నారు. వీరంతా ఉద్యోగాలు సాధించి ప్రజలకు ఎరుగైన సేవలు అందించే విధంగా ముందుకుసాగాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆకాడమీ డైరెక్టర్ ఎం.ఉమేష్‌రెడ్డి, గ్రూప్స్ ఇంచార్జ్ ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యం

తెలంగాణ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త: ఏం చదువుకున్నాం, ఏ ఉద్యోగం చేస్తున్నాం, ఏ రంగంలో ఉన్నాం అనేదాంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ తప్పకుండా ఉండాల్సిన నైపుణ్యం కమ్యూనికేషన్ అని తెలంగాణ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థలో మ్యాజిక్ బస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కమ్యూనికేషన్ స్కిల్స్ ఎనాలికల్స్ ఐ టెక్నాలజీ టూల్స్‌లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లను అందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ మీ అభిప్రాయాలను, ఆలోచనలను, ఐడియాలను, భావాలను పంచుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యం. మీ మనసులో ఏముందో, ఏం అనుకుంటున్నారో స్పష్టంగా, సమర్థవంతంగా చెప్పగలగడం ఓ కళ. సూటిగా, స్పష్టంగా, అవసరమైనప్పుడు కళాత్మకంగా మన భావాలు, ఆలోచనలు, ఆదేశాలు అయినా చెప్పగలగాలి. వ్యాపారాలు నిర్వహించే వారు కస్టమర్లతో ప్రభావవంతంగా మాట్లాడటానికి, ఉద్యోగాల్లో ఉన్న వారు ఉన్నతోద్యోగులతో తమ పనితీరు గురించి ఎఫెక్టివ్ గా చెప్పడానికి కమ్యూనికేషన్ స్కిల్ ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమములో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ చాగంటి శ్రీనివాస్, విద్యాసంస్థ డైరెక్టర్ వై విష్ణు ప్రియ, కళాశాల వైస్ ప్రిన్సిపల్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తున్న ప్రొఫెసర్ లింబాద్రి

మాట్లాడుతున్న జగదీశ్వర్‌గౌడ్

కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,మార్చి 31 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదదరులను పలు ఈద్గాల వద్ద కలుసుకుని ప్రేమపూర్వకంగా ఆలింగన చేసుకుని ఈద్‌ముబారక్ తెలియజేశారు. మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌లోని ఈద్గావద్ద సామూహిక ప్రార్థనలలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి ముస్లింలతో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి వారి ఆత్మగౌరవాన్ని నిలిపేలా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కాంగ్రెస్‌సర్కార్ ఎప్పుడూ లేని విధంగా మైనార్టీలకు రూ.3వేల కోట్ల బడ్జెట్‌ను కెటాయించినట్లు ఆయన తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చదువుకునే యువతకు స్వయం ఉపాధి పథకాలతో పాటు నాలుగు పర్సంటేజీ రిజర్వేషన్లను కొనసాగిస్తున్నామన్నారు. అందులో భాగంగా గ్రూప్1 పరీక్షలతోపాటు గ్రూప్-4 ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ఫంక్షన్‌హాల్,మ్యారేజీ హాల్,ఇళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా కూడా ముస్లీంల కోసం ఇన్ని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, ముస్లింల ప్రగతిని కోరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి రాష్ట్ర ప్రభుత్వ ఖ్యాతిని పెంచేలా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హమీద్‌పటేల్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేశ్‌నాయక్,శివగౌడ్,వెంకట్‌రెడ్డి, రాంబాబు, బాబ్జి,ఆనంద్,మైనార్టీ నాయకులు మునఫ్‌ఖాన్, ఖాజా, హానీఫ్, ఇస్మాయిల్, హమీద్, లతీఫ్, సాహేల్, ఇమ్రాన్, రిజ్వాన్, ముష్రాఫ్, షేక్‌చంద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులకు రంజాన్ శుభాకాంక్షలు

తార్నాక, మార్చి 31 ప్రభాతవార్త : ఈదుల్ ఫితర్‌వేడుక రంజాన్ పండుగను పురస్కరించుకుని తార్నాక డివిజన్ లోని బీఆర్ఎస్ మైనార్టీలను బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు ఆలకుంట హరి కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింలకు కేసీఆర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. హిందూముస్లిం అన్నదమ్ముల వలె ఉండాలని ఆలకుంట హరి కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజా, యాకూబ్, నిజాం, ఇమ్రాన్, ప్రశాంత్, లంబడి నరసింహ, సత్యనారాయణ, వీరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఆలకుంట హరి

మజ్జిగ వంపిణీ చేస్తున్న సత్యం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు

ఆనాథ చిన్నారులకు అండగా ఉంటాం

శేరిలింగంపల్లి, మార్చి 31 ప్రభాతవార్త : నిరుపేదలు, ఆనాథ చిన్నారులకు అండగా ఉంటూ సేవలందిస్తున్నట్లు సత్యం చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సత్యనారాయణ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని నల్లగండ్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న పేద,ఆనాథ చిన్నారులకు ఉగాది ప్రత్యేక పచ్చడితోపాటు మజ్జిగ, నీటి ఫ్యాకెట్లను సత్యం చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. హనీవెల్ టెక్నాలజీ సోల్యూషన్స్,ఎక్స్‌ఫోర్ట్ కంప్లెయన్స్ లాజిస్టిక్స్ మేనేజర్ బిక్కన్నవర్ వినోద్ హజరై ఈ సేవా వితరణ కార్యాక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సేవాభావంతో గత కొన్నేళ్ల గా తమవంతుగా సమాజానికిసేవ చేయటం, ఆనాధలకు, పేద చిన్నారులకు ఉచితంగా నోట్‌పుస్తకాల పంపిణీ,అన్నదాన వితరణ వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పేద, అనాథ బాలబాలికలు బాగా చదువుకోవాలని, అభివృద్ధిలోకి రావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఎప్పుడూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ఇంచార్జిలు అరవింద్, రమాదేవి, శ్రీధర్, ట్రస్టు సబ్యులు వసంత్, సుప్రజ,ఇతర కార్యవర్గ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

నాచారం, మార్చి 31 ప్రభాతవార్త :

నాచారం ప్రధాన రహదారి మహంకాళి ఆలయం ఎదురుగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం భారాస మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వేసవిలో పేదల ఆకలి,దప్పిక తీర్చేందుకు అంబలి కేంద్రం దోహదపడుతుందన్నారు. బాటసారుల ఆకలి తీర్చాలన్నా ట్రస్టు లక్ష్యం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఏ రంగంలోనైనా సేవ చేయడం ద్వారానే సంతోషం కలుగుతుందన్నారు. తమవంతు సామాజిక బాధ్యతగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం నుంచి 4వేల మందికి సుమారు 60 రోజుల పాటు అంబలి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగ కిషోర్,అధ్యక్షుడు అరవింద్,ప్రధాన కార్యదర్శి రామ్ రాజ్, కోశాధికారి జె.నరసింహారావు ట్రస్టు ప్రతినిధులు సంతోష్ అరవింద్, హోప్ సన్, అభిరామ్,భరత్ నేతలు పాల్గొన్నారు.

అంబలిని అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న కాసలనాడు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నాయకులు

ఘనంగా ఉగాది వేడుకలు

ముషీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త: కాసలనాడు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కవాడిగూడలోని ముదిగొండ శంకరాధ్య మఠంలో ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన వేడుకలలో సమాఖ్య అధ్యక్షులు మిస్సుల శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తూ సమాఖ్య ఏర్పడిన నాటి నుండి చేపట్టిన కార్యక్రమాలు, సమాఖ్య లక్ష్యం తదితర అంశాలను వివరించారు. తేజోమూర్తుల రామకృష్ణశాస్త్రి గణన చేసిన విశ్వావస నామ సంవత్సర పంచాంగంను సమాఖ్య నాయకులు ఆవిష్కరించారు. అనంతరం రామకృష్ణశాస్త్రి పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహసంచారం వలన జరగబోయే ఫలితాలను వివరించారు. రామకృష్ణ శాస్త్రి దంపతులను శాలువా, మెమెంటోతో సమాఖ్య నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లాస్య చేసిన నృత్యాభినయం, మిస్సుల రమ్య కర్ణాటక గాత్ర సంగీతం, గాధావజ్జుల అరుణ, స్వధా, కాశీచయనుల సత్యపద్మజలు ఆలపించిన లలిత గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ వేడుకలలో సమాఖ్య కార్యవర్గ సభ్యులు నూకల రమాకాంత్, కొమ్మాజోస్యుల రాంకుమార్, కొమ్మాజోస్యుల వెంకట రామారావు, కొమ్మాజోస్యుల సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, కపిలవాయి వెంకట రమణమూర్తి, కపిలవాయి వరప్రసాద్, కాకర్ల హనుమంతరావు, కందికుప్ప శ్రీనివాస్ ఆనంద్, తామరాపల్లి శివరాం, జల్లేపల్లి మాలతి, కొమ్మాజోస్యుల పద్మావతి, మిస్సుల పద్మావతి, కందికుప్ప సుధాలత తదితరులు పాల్గొన్నారు.

విశ్వావసునామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

చిక్కడపల్లి, మార్చి 31 ప్రభాతవార్త: దేశక్షేమం కోసం పాలకులు దైవకార్యక్రమాలు యజ్ఞయాగాలుచేస్తే తప్ప విశ్వావసు నామ సంవత్సరంలో కొంత ఉపశమనం లభిస్తుందని కళ్యాణ ఆనంద పీఠం అధినేత, శ్రీ విద్యాకంఠీరవ, ఆచార్య డాక్టర్ హనుమంతరాయ శర్మ అభిప్రాయపడ్డారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని పీఠం ఆవరణలో విశ్వావసునామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశ్వావసు నామసంవత్సరంలో ప్రతి రోజు పాలకులకు ఏదో ఒక అడ్డు తగులుతూనే ఉంటోందని, సరిహద్దు తగాదాలు, యుద్ధాలు సాగుతుంటాయని, ఆర్థిక సమస్యలు విపరీతంగా ఉంటాయని, రుణబాధలు ఎక్కువ అవుతాయన్నారు. ఈ సంవత్సరం మొదటి నాలుగు నెలలు కుజ గురు, రాహుకేతు, శనిగ్రహాలు అత్యధిక అనుకూల ప్రభావం చూపుతాయని, రైతాంగం తీవ్రంగా నష్టాన్ని ఎదుర్కొంటారని, తాను చేస్తున్నవవి, వివరణలు సూచనప్రాయం మాత్రమేనని అన్నారు. ముఖ్యంగా దేశ, జాతీయ నాయకులకు గండాలు ఎక్కువ అని, వాహన ప్రమాదాలు అధికంగా ఉంటాయని, శాస్త్రవేత్త కొత్త విషయాలను కనుగొంటారని అన్నారు. గత కొన్ని దశాబ్దాలనుంచి తాను పంచాంగాలను వెలువరిస్తున్నాని, విద్యోపాసకులుగా,, జ్యోతిష్కులుగా, ఆధ్యాత్మికవేత్తగా, సాహిత్యవేత్తగా, వాస్తునిపుణులుగా, జలాన్వేషకులుగా పేరును సంపాదించానన్నారు.

పరంపరం నృత్య కళాకారులకు సత్కారం

నృత్యకళాకారులను సన్మానించిన దృశ్యం

హైదరాబాద్, మార్చి 31,ప్రభాతవార్త: ప్రసిద్ధి పరంపర అకాడమీకి చెందిన నృత్య కళాకారులను పలువురు ఘనంగా సన్మానించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 10లో ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పరంపర కళాకారులు ప్రదర్శించిన పలు నృత్యరీతులు కళాకారులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సిద్దార్థ జ్యువెలర్స్ సెలబ్రిటీ డిజైనర్‌నాగిని ప్రసాద్ ,కాలనీ వాసులు వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి, కళలను కాపాడుతున్న కళాకారులను ఉగాది వేళ సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు సభ్యురాలు గడ్డం సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

కంటోన్మెంట్, మార్చి 31 ప్రభాతవార్త : మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అని బిఆర్ఎస్ యువ నాయకులు టింకు గౌడ్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం బోయిన్‌పల్లిలోని పలువురు ముస్లిం సోదరులను కలిసి అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఎంతో కఠిన తరమైన ఉపవాస దీక్షలు చేపట్టి తమ భక్తిని చాటుకునే ముస్లిం సోదరుల భక్తి అభినందనీయం అని అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి కుటుంబంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి నెలరోజుల అనంతరం ఉపవాస దీక్షలు వీడి రంజాన్ రోజు ఆనందోత్సవాల నడుమ వేడుకలు జరుపుకుంటారని, వారి జీవితాల్లో ఆనంద వెలుగులు నిండాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ ముస్లిం కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు

దొంగతనం చేసిన రెండు రోజులుకే నిందితుల పట్టివేత

అల్వాల్, మార్చి 31 ప్రభాతవార్త: చోరీ చేసిన రెండు రోజులుకే దొంగలు జైలు పాలైన సంఘటన అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. చోరీకి సంబంధించి సోమవారం అల్వాల్ పోలీసు స్టేషన్‌లో ఎసిపి రాములు మీడియాకు వివరించారు. ఓల్డ్‌అల్వాల్ లక్ష్మీ నగర్‌లో మార్చి 27వ తేదీన మహేందర్ గౌడ్ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు బందువులు ఇంటికి వెళ్ళారు. 28వ తేదీన బాధితుని ఇంటికి తాళం పగలు కొట్టి ఉండడాన్ని గమనించి స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలిని సందర్శించి 16 తులాలు బంగారు ఆభరణాలు దొంగలు తస్కరించినట్లు నిర్ధారించారు. దొంగలను పట్టుకునే క్రమంలో సుమారు వంద సిసి కెమెరాలు ఫుటేజీలను పరిశీలించినట్లు ఎసిపి రాములు తెలిపారు. ఇదిలా ఉండగా దొంగల్లో ఒకరు పాత నేరస్తుడు ఉన్నట్లు నిర్ధారించుకున్నట్లు వివరించారు. దొంగతానికి పాల్పడింది హస్మత్‌పేట్‌కుచెందిన బండారి కౌశిక్(19) ఎల్‌బినగర్ వాస్తవ్యుడైన రవితేజ(20)గా గుర్తించారు. బండారి కౌశిక్ గతంలో గంజాయి కేసులో మల్కాజిగిరి పోలీసులు రిమాండ్‌కు విధించగా జైలుకు వెళ్ళి వచ్చిన చరిత్ర ఉంది. ఇరువురు చిన్ననాటి స్నేహితులు కాగా ఆర్థిక పరమైన ఇబ్బందులు నేపథ్యంలో తొమ్మిదవ తరగతి వరకు చదువుకుని ఆపేశారు. ఇరువురు హస్మత్‌పేట్ పాఠశాలలో చదువుకున్నారు. బతుకుదెరువు కోసం రవితేజ ఎల్‌బినగర్‌కు మకాం మార్చాడు. ఇరువురు ఏదో ఒక సందర్భంలో కలుసుకోవడం జరుగుతోంది. కౌశిక్ ప్రస్తుతం సికింద్రబాద్ ప్యారడైజ్ సర్కిల్ సమీపంలోని ఓ బట్టలు దుకాణంలో సేల్స్ మెన్‌గా మరో నిందితులు రవితేజ స్వీపర్‌గా పని చేస్తున్నారు. మార్చి 27వ తేదిన జాన్వి ఫంక్షన్ హాల్‌లో ఫుడ్ సప్లయ్ చేసే పని ఉందని రమ్మని కౌశిక్ రవితేజకు ఫోన్ చేశాడు. ఫంక్షన్ అయిన తరువాత అర్థరాత్రి ఇరువురు మద్యం తాగారు. అనంతరం కౌశిక్‌కు చెందిన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలు దేరుతూ దొంగతనం చేద్దామని నిర్ణయించుకున్నారు. బైక్‌పై అల్వాల్ పరిసర ప్రాంతాలులో తిరుగుతూ తాళం వేసిన ఇంటి కోసం వెతకడం జరిగింది. ఓల్డ్‌అల్వాల్ లక్ష్మీ నగర్‌లో ఓ ఇల్లు తాళం వేసి ఉండడాన్ని గమనించి తమతో తెచ్చుకున్న సుత్తి సహాయంలో తాళం పగలు కొట్టి లోపలికి ప్రవేశించారు. బెడ్ రూము బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించారు.

బాధితుడు మహేష్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగ ప్రవేశం చేసిన పోలీసులు రెండు రోజులకే నిందితులను పట్టుకుని మొత్తం సొత్తును స్వాధీనం చేసుకుని జైలుకు పంపించారు. దొంగలను పట్టుకోవడంలో మంచి పని తీరును కనపరిచిన అల్వాల్ ఎస్‌హెచ్‌ఓ రాహుల్ దేవ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్ప, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ డాలి నాయుడు క్రైమ్ సిబ్బందిని ఎసిపి రాములు అభినందించారు.

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలుతో ఎసిపి రాములు

నాచారం ఆరిజన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

స్క్రాప్‌లో చెలరేగిన మంటలు

నాచారం, మార్చి 31 ప్రభాతవార్త : మల్లాపూర్ పారిశ్రామిక వాడలో ఓ

మార్కండేయ ఆలయంలో పంచాంగ శ్రవణం..

ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, మార్చి 31 ప్రభాతవార్త:
నారాయణఖేడ్‌పట్టణంలోని వెంకటాపురం క్రాస్‌రోడ్‌వద్ద గల మార్కండేయ ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజుశర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజకార్యక్రమాలుకొనసాగించారు. విశ్వావసుసంవత్సర ప్రారంభప్రాముఖ్యతను పురోహితులు భక్తులకువివరించారు. నియోజకవర్గప్రజలు మాంసములకుదూరంగా ఉండాలని ఈసందర్భంగా ఆయనపేర్కొన్నారు. ప్రతి ఒక్కరు భక్తిభావం పెంచుకుంటే అందరికీ అన్నిశుభాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కులబాంధవులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మార్కండేయుడికి బిల్వాభిషేకం..
మార్కండేయని ఆలయంలో చంద్రమౌళీశ్వరుడికి సోమవారం బిల్వాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు కార్యక్రమంలో పెద్దసంఖ్యలోపాల్గొని పూజలు నిర్వహించగా, పూజాకార్యక్రమాల అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం బ్రహ్మశ్రీ గురురాజుశర్మ,శిల్ప దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మంగళపేట్‌లో ఘనంగా బండ్ల ప్రదర్శన

బండ్ల ఊరేగింపు దృశ్యం

నారాయణఖేడ్, మార్చి 31 ప్రభాతవార్త:
ఉగాదిపండుగ సందర్భంగా నారాయణఖేడ్ జంటగ్రామమైన మంగళపేట్‌లో సోమవారం ఉత్సవాలను ఘనంగానిర్వహించారు. ఉదయం ఉత్సవవిగ్రహాన్ని గ్రామపెద్దలు భక్తులతో బాజాబజంత్రీలతో ఊరేగింపుగా ఆలయానికితీసుకువచ్చి పూజలునిర్వహించారు. అనంతరం బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రంలో గ్రామపెద్దలు, వివిధగ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల్లో మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

మెదక్ అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:
మెదక్ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లోని ఈద్గా వద్ద ముస్లింలు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈవేడుకల్లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్‌లు బట్టి జగపతి, ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌లు పాల్గొని ముస్లిం మతపెద్దలకు, తదితరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గావద్ద ముస్లిం మతపెద్దలు సర్దార్ మమ్మ హుస్సేన్, శంషుద్దీన్, మహ్మద్ అలీ, కురనోద్దిన్ యూసుఫ్‌లు ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా పద్మ దేవేందర్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డిలు మాట్లాడుతూ రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్‌లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీచైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, పట్టణ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీర్ కృష్ణగౌడ్, జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, ఫజిల్, మధు, మోహన్, నాగేందర్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది సందర్భంగా వాలీబాల్ క్రీడాపోటీలు

విజేతలను బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

గుమ్మడిదల, మార్చి 31, ప్రభాతవార్త:
గుమ్మడిదలమండలం కానుకుంటగ్రామంలో ఉగాదిని పురస్కరించుకొని సంగారెడ్డిజిల్లా కౌన్సిలర్‌సభ్యులు, మాజీమండలఅధ్యక్షులు పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తమసొంతనిధులు వెచ్చించి వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయాగ్రామాలలోని వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు మంచి ఉత్సాహం కనబరిచారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సి.అంజిరెడ్డి, సంగారెడ్డిజిల్లా అధ్యక్షురాలు గోదావరిలుపాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడలపట్ల ఆసక్తి కలిగి మానసికంగా, శరీరకంగా ఉల్లాసం పొందాలని కోరారు. తెలుగువారి నూతన సంవత్సరాది ఉగాది సందర్భంగా క్రీడలను ఏర్పాటుచేసిన పలుగు గోవర్ధన్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, మండల అధ్యక్షులు ఐలేష్, మాజీ మండల అధ్యక్షులు నర్సంపల్లి రాజిరెడ్డి, బొల్లారం బిజెపి టౌన్‌ప్రెసిడెంట్ ఆనంద్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి బహుమతి నర్సింగరావు టీం గుమ్మడిదల, రెండవ బహుమతి శ్రీశైలం టీం వీరారెడ్డి పల్లి, ఆర్గనైజ్ మాస్టర్ సంజీవలు బహుమతులు అందుకున్నారు.

ఉత్సవకమిటీ కన్వీనర్‌గా నర్సయ్య

జహీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:
డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ 134వజయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉత్సవకమిటి కన్వీనర్‌గా బి.నర్సయ్యను ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో పూర్వ కన్వీనర్ రాంచందర్ భీంవంశీ అధ్యక్షతన ప్రత్యేకసమావేశాన్ని ఏర్పాటుచేశారు. అంబేద్కర్‌జయంతిఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నూతన ఉత్సవకమిటిని ఏర్పాటుచేసుకున్నారు. కమిటి కన్వీనర్‌గా బి.నర్సయ్య, కోశాధికారిగా కె.బిచ్చయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా మొగులయ్య గౌతమ్, యం అశోక్‌కుమార్‌లు వ్యవహరించారు. జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు కో-కన్వీనర్లను, ప్రచారకమిటి, ఫైనాన్స్‌కమిటి, సాంస్కృతిక కమిటి,డీజేకమిటి, డెకోరేషన్‌కమిటి, కొనుగోలుకమిటి, ఫ్లెక్సీలకమిటి, క్రమశిక్షణకమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు

జాతరలో బోనాలను ఊరేగిస్తున్న దృశ్యం

చౌటకూరు, మార్చి 31, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన చౌటకూరులో శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వరస్వామి జాతర ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లోభాగంగా సోమవారం పోచమ్మ, దుర్గమ్మ, గ్రామదేవతలకు బోనాలను ఊరేగింపుగా తీసుకుపోయి సమర్పించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. డీజే చప్పుళ్లు, డోలు, వాయిద్యాల మధ్య బోనాల ఊరేగింపు కనులవిందుగా కొనసాగింది. ఆలయ ఆవరణలో ఉదయం అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా హిమాంనగర్ మల్లన్న జాతర

మల్లన్న జాతరలో కుమార్‌యాదవ్, కొలన్ బాల్‌రెడ్డి

జిన్నారం, మార్చి 31, ప్రభాతవార్త:
మండలం సోలాకపల్లి గ్రామ పంచాయతీ హిమాంనగర్‌లో మల్లన్నజాతరలో పాల్గొన్న పటాన్‌చెరు బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారంమండల మాజీజెడ్పీటీసీ కోలన్ బల్‌రెడ్డిలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాణిక్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, శివరాజ్, జనార్దన్, ఆంజనేయులు, మండలపార్టీ అధ్యక్షులు రాజేష్, కృష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అది రామకృష్ణ, పరమేష్‌రెడ్డి, శాంతవర్మరెడ్డి, నారాయణ, మహేష్‌యాదవ్, గొల్ల కృష్ణ, గణేష్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగ రంజాన్ పండుగ

సదాశివపేట, మార్చి 31, ప్రభాతవార్త:
సదాశివపేట పట్టణంతోపాటు మండంలోని ఆయాగ్రామాల్లో సోమవారం రంజాన్‌వేడుకలను ముస్లింలు ఘనంగాజరుపుకున్నారు. గ్రామాల శివారులోని ఈద్గాలకు చేరుకుని సామూహికంగా ప్రత్యేకప్రార్థనలు చేసి ఈద్ ముబారక్ తెలుపుకుని పండగను పసందుగా జరుపుకున్నారు.

జిల్లాలో ఘనంగా రంజాన్

శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హరికృష్ణ

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
జిల్లాలోని ఆయాగ్రామాల్లో, పట్టణాల్లో ముస్లింలు సోమవారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగాజరుపుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..
కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పార్టీనాయకులతో కలిసి జిల్లాకేంద్రంలోని ఎక్బాల్‌మీనార్‌వద్ద ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ రంజాన్‌శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకుల ఇంటివద్దకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాలలో పార్టీనాయకులు అత్తు,కలీం,మహేందర్‌రావు,సాకి ఆనంద్,పూజల గోపికృష్ణ, బొమ్మల యాదగిరి,ముద్దుం లక్ష్మీ,సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

సత్యనారాయణస్వామి ఆలయంలో చలివేంద్రం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, మార్చి 31, ప్రభాతవార్త:
సత్యనారాయణ కాలనీవాసులు చలివేంద్రాన్ని ఏర్పాటుచేయడం ఆనందదాయకమని నాయయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీసత్యనారాయణస్వామి ఆలయంవద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చిన్న మధుకర్, నిర్వాహకులు, కాలనీవాసులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో రమేష్ చౌహాన్, కాంగ్రెస్‌నాయకులు, రామచందర్, విజయ్, ఆల్కరి దుర్గయ్య, శరణయ్య స్వామి, ప్రశాంత్, నర్వ కృష్ణ, నర్వ రవి, సాయిలు పాల్గొన్నారు.

మత సామరస్యాలకు ప్రతీక రంజాన్

-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్ అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:
మత సామరస్యాలకు ప్రతీక రంజాన్‌పండుగ అని మెదక్‌ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం రంజాన్‌ను పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్‌లోని ఈద్గాలవద్ద ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్‌కు పూలగుచ్చం అందజేసి స్వాగతంతెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రంగా నలభైరోజులపాటు ఉపవాసదీక్షలతో ఉంటూ రంజాన్ మాసంను పూర్తి చేసుకోవడం విశేషం అని ఆయన అన్నారు. అనంతరం ముస్లిం మతపెద్దలకు, కార్యకర్తలకు, నాయకులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు అరునార్తి రమణ, బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్‌లు దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, దాయర రాజలింగం, బట్టి జగపతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్‌రావు,షమీ,లక్ష్మినారాయణగౌడ్,దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉమర్, తాహేర్, అంజద్, మైసన్, రిజ్వాన్, బాని, డిజె రితీష్, మున్నా, శివరామక్రిష్ణ, శ్రీనులతో పాటు ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



ముస్లింలతో అలైబలే తీసుకుంటున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 31, ప్రభాతవార్త:
ముస్లింలు ఎంతోపవిత్రంగా జరుపుకునే రంజాన్‌పండుగను గజ్వేల్‌పట్టణంలో ఘనంగాజరుపుకున్నారు. ఈద్గామైదానంలో ముస్లీంలు సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గజ్వేల్‌లో అన్నికులాలవారు రంజాన్‌పండుగ పురస్కరించుకొని ముస్లీంలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వంటేరు నరేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వివిధపార్టీల నాయకులుకలిసి ముస్లీంలతో అలైబలై తీసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణప్రధానకార్యదర్శి నక్క రాములు గౌడ్, వివిధపార్టీలకుచెందిన నాయకులు, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్‌గౌడ్, నేత నాగరాజు, శ్రావణ్‌కుమార్, అరుణ్ కుమార్, గడియారం స్వామిచారి, డ్రైవర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండగ సోదరభావానికి ప్రతీక

-సిఐ వెంకటేష్

ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ వెంకటేష్

కొండాపూర్, మార్చి 31, ప్రభాతవార్త:
రంజాన్‌పండగ సోదరభావానికి ప్రతీక అని సిఐ వెంకటేష్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని సైదాపూర్‌లో కాంగ్రెస్‌నేత హాజీ పటేల్ ఆధ్వర్యంలో రంజాన్‌పండుగను పురస్కరించుకొని ఈద్‌మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి సీఐ వెంకటేశం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలందరూ రంజాన్‌మాసాన్ని ఎంతో పవిత్రమాసంగా భావించి రంజాన్ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ భరత్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్‌నేతలు సునీల్,ఫర్‌వేజ్,ప్రవీణ్,రాజు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఘనంగా రంజాన్ పండగ

ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఆవుల రాజిరెడ్డి, అశోక్‌గౌడ్ తదితరులు

నర్సాపూర్, మార్చి 31, ప్రభాతవార్త:
ముస్లిం మైనార్టీలు రంజాన్ పండగ సందర్భంగా గత 40రోజులుగా ఉపవాసదీక్షలు చేపట్టారు. మండలంలోనివివిధగ్రామాలలో ముస్లింలు రంజాన్ పండగను ఘనంగాజరుపుకున్నారు. నర్సాపూర్ పట్టణంలోని ఈద్గావద్ద జరిగిన ప్రత్యేకప్రార్థనల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు మురళీధర్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ మాజీచైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్‌లు వేరువేరుగాహాజరై ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయాపార్టీలనాయకులు మాజీ మున్సిపాల్ చైర్మన్ అశోక్‌గౌడ్, నహీముద్దీన్, శ్రీనివాస్‌గుప్త,మల్లేషం, షేక్ హుస్సేన్, రశీద్,రిజ్వాన్,అజ్మత్,అల్తాఫ్,పంబల బిక్షపతి,సూరారం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఘనంగా రంజాన్

జోగిపేట, మార్చి 31, ప్రభాతవార్త:
రంజాన్‌పండగను ముస్లింలు సోమవారం ఘనంగాజరుపుకున్నారు. రంజాన్‌ను జోగిపేట శివారులో ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్, డిసిసిబి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డిలు పట్టణంలోని ముస్లింలను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియచేశారు.

జోగిపేట లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

జోగిపేట, మార్చి 31, ప్రభాతవార్త:
జోగిపేట లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జోగిపేట లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా బి.రవిశేఖర్‌రెడ్డి,ప్రధానకార్యదర్శిగా గడ్డమీది సంతోష్,కోశాధికారిగామున్నూరు మల్లేశం,ఉపాధ్యక్షులుగాజి.ఆర్.మధుసూధన్‌రెడ్డి,డాక్టర్ జాన్‌పాల్, జాయింట్ సెక్రెటరీగా కొత్త శ్రీనివాస్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా నూతనకార్యవర్గ పదవీప్రమాణస్వీకారం జులైలో ఉంటుందని క్లబ్‌సభ్యులు తెలిపారు.

మీడియాపై స్వేచ్ఛను హరించేవారిని కఠినంగా శిక్షించాలి

-అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

జోగిపేట, మార్చి 31, ప్రభాతవార్త:
అందోలు నియోజకవర్గానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులపై దాడి చేసిన బియ్యంమాఫియాకు చెందిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ డిమాండ్ చేశారు. డిసిసిబి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డితో కలిసి బియ్యం మాఫియా దాడిలో గాయపడ్డ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి శ్రీనివాస్‌ను అందోలులోని ఆయన స్వగృహంలో సోమవారం పరామర్శించారు. శ్రీనివాస్‌పై దాడిచేసిన వారికి కఠినంగా శిక్షపడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

నాచగిరి ఉపప్రధాన అర్చకునికి సన్మానం



ఉప ప్రధాన అర్చకుడు కృష్ణమాచార్యులును సన్మానిస్తున్న దృశ్యం

వర్గల్, మార్చి 31, ప్రభాతవార్త:
వర్గల్ మండలపరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి క్షేత్రంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీ వట్టికోట కృష్ణమాచార్యులు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణమాచార్యులును ఆలయ అధికారులు, వేదపండితులు, సిబ్బంది స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సన్మానించి మంగళ వాయిద్యాలతో సాదరంగా ఇంటి వరకు సాగనంపడం జరిగింది.

ఝరాసంగంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఝరాసంగం, మార్చి 31, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన ఝరాసంగంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ముస్లింలు రంజాన్‌వేడుకలను ఘనంగాజరుపుకున్నారు. నూతన వస్త్రాలుధరించి గ్రామాలశివారులోని ఈద్గాలవద్ద సామూహికంగా ప్రార్థనలు చేసి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సొసైటీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

పాపన్నపేట, మార్చి 31, ప్రభాతవార్త:
సతీవియోగం పొందిన కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్‌న మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు సోమవారం పరామర్శించారు. చైర్మన్ రమేష్‌సతీమణి సుజాతమ్మ మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే. సుజాతమ్మ కానరానిలోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే రమేష్ నివాసానికి చేరుకుని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, మాజీ ఎంపిటిసి రమేష్ కొత్తపల్లి సంతోష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా రంజాన్ పండుగ

పాపన్నపేట, మార్చి 31, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన పాపన్నపేటతోపాటు మండంలోని ఆయాగ్రామాల్లో సోమవారం రంజాన్‌వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలశివారులోని ఈద్గాలకు చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని ఈద్‌ముబారక్ చెప్పుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ సహజం

పదవీవిరమణ పొందిన నర్సింలను సన్మానిస్తున్న డిఎం ఉపేందర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 31, ప్రభాతవార్త:
ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ అన్నారు ఆర్టీసీలో కండక్టర్ కంట్రోలర్ గా 37 సంవత్సరాలు సేవలు అందించి, పదవి విరమణ పొందిన వనమాల నర్సింలు పదవి విరమణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. వనమాల నరసింహులు చేసిన సేవలను కొనియాడారు వారి దంపతులకు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ టి ఐ సువర్ణ, మెదక్ రీజియన్ మాజీ అధ్యక్షులు పిఎస్ నారాయణ, సిబ్బంది బంధుమిత్రులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో ఘనంగా రంజాన్ వేడుకలు

పండుగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 31, ప్రభాతవార్త:
సంగారెడ్డి జిల్లాలో సోమవారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో గల గ్రామాలలో స్థానిక ముస్లింలు ఈద్గాలలో నమాజ్‌లను ఆచరించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని వివిధ ఈద్గాలలో భారీసంఖ్యలో ముస్లింలు హాజరై పండుగ నమాజును ఆచరించారు. ఈసందర్భంగా స్థానిక పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటును జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పర్యవేక్షించారు.

ఎమ్మెల్యేకి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పర్వేజ్‌హైమాద్

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని అలైబలైచేసుకొని శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

రాయపోల్, మార్చి 31, ప్రభాతవార్త:
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాయపోల్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్‌హైమాద్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి అలైబలైచేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఆనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, నర్ర రాజేందర్ తదితరులు ఉన్నారు.

సిఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

బెజ్జంకి, మార్చి 31, ప్రభాతవార్త:
మండలకేంద్రానికి అగ్రికల్చర్ బిఎస్సీ మహిళా కళాశాల,సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మంజూరు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, జెల్ల ప్రభాకర్, శానగొండ శ్రావణ్, బైర సంతోష్,అక్కరవేణి పోచయ్య, మధుసూదన్‌రెడ్డి, శరత్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సాతెల్ల

ఘనంగా అల్లామా ప్రభు జయంతి వేడుకలు

బసవేశ్వర ఆలయంలో వంచాంగ శ్రవణం వింటున్న వీరశైవులు

సదాశివపేట, మార్చి 31, ప్రభాతవార్త:
అల్లామా ప్రభు జయంతి వేడుకలు, ఉగాది పర్వదిన వేడుకలను వీర శైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గంధిగా రాజు ఆధ్వర్యంలో వేడుకలను నేత్రపర్వంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీరమహేందర్, సమాజసభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, సతీష్, రేవణప్ప, సోమశేఖర్, షాబాద్‌వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింలు, నాగుమహిళాసభ్యులుఅన్నపూర్ణ, కవిత, శశికళ, శిరీష, పల్లవి, సంధ్యా, రమా, స్వాతి, సావిత్రి, నర్మదా, శిరీష, పల్లవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

హత్నూరమండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

ఈద్గాలో జరిగిన నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు

హత్నూర, మార్చి 31, ప్రభాతవార్త:
పవిత్ర రంజాన్‌పండుగను హత్నూరమండలంలో సోమవారం మండలం లోని వివిధగ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోగల ఈద్గాలవద్ద ముస్లింలందరూ సమావేశమై రంజాన్ పండుగ ఈదుల్‌ఫిత్ర్ నమాజును ఆచరించారు. నెలరోజులపాటు ఉపవాసదీక్షలు, ప్రత్యేకనమాజులుచేసిన ముస్లింలు ఆదివారంసాయంత్రం నెలవంక కనిపిం చగానే సోమవారం రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఉదయం పూట స్థానిక ఈద్గాలకు చేరుకోవడానికి ముందు గ్రామంలోని మసీదుల వద్దకు చేరుకొని, అక్కడినుండి నమాజ్‌ను ఆచరించడానికి ఈద్గాలకు బయలు దేరారు. ఈద్గాలో నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్‌పండుగ శుభాకాంక్షలుతెలుపుకున్నారు.మండలకేంద్రమైనహత్నూర తోపాటు, దౌల్తాబాద్, సిరిపురం, గుండ్లమాచునూర్, కాసాలా, రెడ్డి ఖానాపూర్, పన్యాల్ తదితర గ్రామాలలోని ఈద్గాలలో ముస్లింలు నమాజ్ ను ఆచరించారు. దౌల్తాబాద్‌లోని ఈద్గాకుచేరుకున్న నర్సాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షులు ఆంజనేయులుగౌడ్‌లు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను సన్మానించిన బ్రాహ్మణసంఘం నాయకులు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బ్రాహ్మణసంఘం నాయకులు

సదాశివపేట, మార్చి 31, ప్రభాతవార్త:
పట్టణంలోని శ్రీరామ కళామందిరంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను బ్రాహ్మణసంఘంనాయకులు ఆదివారం శాలువాతోఘనంగా సత్కరించారు. ఉగాదిపర్వదినం పురస్కరించుకుని శ్రీరామ కళామందిరంలో వేద బ్రాహ్మ ణులు పంచాగశ్రవణంచేశాక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభా కర్‌ను బ్రాహ్మణసంఘంనాయకులు శాలువాతోసత్కరించి పండగ శుభా కాంక్షలు తెలిపారు.

ఘనంగా రంజాన్ పర్వదినం

రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

చిన్నకోడూరు/మిర్‌దొడ్డి/నంగునూరు, మార్చి 31, ప్రభాతవార్త:
మండలపరిధిలోని చిన్నకోడూరు, గోనెపల్లి, ఇబ్రహీంనగర్, పెద్దకోడూరు, గుర్రాలగొంది, మందపల్లి, జక్కాపూర్ తదితర గ్రామాంలో సోమవారం రంజాన్‌పర్వదినాన్ని ఘనంగాజరుపుకున్నారు. టిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ చిన్నకోడూరులో ఈద్గావద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలుతెలిపారు. అలాగే మండలపరిధిలోని అయాగ్రామా ల్లో మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మసీదులవద్ద ముస్లింలకు ర జాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మిర్‌దొడ్డిలో..
మిరుదొడ్డి, భూంపల్లి, అక్బర్‌పేట మండలాలలోని ధర్మారం, లక్ష్మినగర్, మిర్‌దొడ్డి, కొండాపూర్, అందె, అల్వాల, చెప్యాల, మల్లుపల్లి, రుద్రారం, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, ఖాజీపూర్, బేగంపేట, భూంపల్లి, అక్బర్‌పేట, మోతె, కాసులాబాద్ గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండగ సందర్భంగా ఈద్గాలు, మసీదులవద్ద ప్రత్యేకప్రార్థనలుచేసి ఆనందంగా జరుపుకున్నారు. మాజీప్రజాప్రతినిధులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నంగునూరులో..
రంజాన్‌పండగసందర్భంగా మండలపరిధిలోని పాలమాకులు, రాజగోపాల్ పేట, నంగునూరు, అక్కెన్నపల్లి, వెల్కటూర్, తదితరగ్రామాల్లో ఈద్గాలవద్ద ప్రార్థనలుజరిపారు. టిపిసిసికార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండలకేం ద్రంలోని నంగునూర్‌లో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయనవెంట పార్టీనాయకులు రాగుల కృష్ణ, ఎం.డి. దస్తగిరి, హాజ్జు, అలీం, అవెజ్ అర్కే, ముఖరం, నాయిం, జాహీర్, ఉమర్, సలీమ్, షాకీర్, మజహార్, ఖలీం, ఖమర్‌లు పాల్గొన్నారు. అలాగే ఆయాగ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా ఈద్‌ఉల్‌ఫితర్

మునిపల్లిలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం

మునిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:
మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు ఈద్‌ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వైద్యం సరిగ్గా రాని డాక్టర్లు-ఇంజక్షన్ ఇస్తే గడ్డలే

-ఆర్ఎంపి డాక్టర్లపై బాధితుల ఫిర్యాదు

అల్లాదుర్గం, మార్చి 31, ప్రభాతవార్త:
గ్రామాల్లో వైద్యం సరిగ్గా రాని ఆర్ఎంపి డాక్టర్లు వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తూ రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. ఒకే గ్రామంలో ఒకే ఏడాదిలో ఆర్ఎంపిలు చేసిన ఇంజక్షన్‌తో సుమారుగా 80 మంది వరకు చేతులకు, నడుములకు ఇంజక్షన్ చేసిన ప్రాంతంలో గడ్డలు ఏర్పాడ్డయి. తెలిసిన తెలియని ఆర్ఎంపి డాక్టర్‌తో ప్రజలు వైద్యం చేయించుకుని పరేషాన్ కాక తప్పడం లేదు. మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో వైద్యం తెలిసి తిలియని ఆర్ఎంపి డాక్టర్లు ప్రజలకు వైద్యం చేస్తూ ప్రాణాల మీదికి తీసుకువస్తున్నారు. గ్రామంలో వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి డాక్టర్‌లపై జిల్లా కలెక్టర్‌కు, డిఎంఅండ్‌హెచ్‌ఓలకు బాధితులు ఫిర్యాదు చేశారు. వైద్యం కొరకు ఆర్ఎంపి డాక్టర్‌ల వద్దకు చేరుకున్న రోగుల నుంచి ముక్కు పిండి నగదును అందిని కాడికి దోచుకుంటున్నారు. గ్రామాల్లో ఆర్ఎంపిలు చేసిన వైద్యానికి గడ్డలు కట్టడంతో జిల్లా కేంద్రంలోని ప్రయివేటు ఆసుపత్రులకు చేరి శస్త్రచికిత్సలు చేయించుకుని అటు డబ్బులు, ఇటు ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలపై చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం జిల్లా కలెక్టర్, డిఎంఅండ్‌హెచ్‌ఓలపై ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సి అవసరం లేదు.

అన్నివర్గాలు పైకివచ్చేలా ప్రభుత్వాలు కృషిచేయాల్సిన అవసరం ఉంది

-తన్నీరు హరీష్‌రావు



మాజీఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌కు శుభాకాంక్షలుతెలుపుతున్న హరీష్‌రావు

సిద్దిపేట, మార్చి 31, ప్రభాతవార్త ప్రతినిధి:
గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో 10యేండ్లు హిందువుల అభ్యున్నతి కోసం ఎలా కెసిఆర్ పాటుపడ్డారో, మైనార్టీల అభ్యున్నతికోసం అంతే పాటు పడ్డారని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో మెదక్‌రోడ్డులో గల ఈద్గావద్ద అయన ముస్లింలకు సోమవారం రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాలు పైకివచ్చేలా ప్రభుత్వాలు కృషిచేయాల్సిన అవ సరం ఉందన్నారు. ఎన్నోయేండ్లనుంచి దేశంలో, రాష్ట్రంలో మతాలకతీతంగా సోదరభావంతో ఒకరి పండుగల్ని ఒకరు, ఒకరి సంప్రదాయాన్ని మరొకరు గౌరవిస్తూ ఎంతో సఖ్యతతో జీవించినటువంటి ప్రాంతం అన్నారు. కొన్ని శక్తులు రెచ్చగొట్టేటటువంటి ప్రయత్నం చేస్తున్నప్పటికీ అందరూ ఓపికతో శాంతితో, సౌభాగ్యంతో కలిసిమెలిసి దేశ,రాష్ట్ర అభివృద్ధికోసం సోదర భావంతో అందరం కృషిచేద్దామన్నారు. రంజాన్‌పండగను ముస్లింలు ఎంతో సంతోషంగాజరుపుకున్నారని తెలిపారు. పట్టణంలో హిందువులు, ముస్లింలు ఒకరి పండుగలను ఒకరు కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారని తెలిపారు. ఈసంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలన్నారు. ప్రజల మధ్య ప్రేమాభిమానలు పెంచుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీసుడాచైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కొ ండం సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ముస్లింలను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

చెన్నబసవ జాతర ఉత్సవాల్లో ఎంపి శెట్కార్

చెన్నబసవేశ్వర జాతరలో పాల్గొన్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

నాగల్‌గిద్ద, మార్చి 31, ప్రభాతవార్త:
మండల పరిధిలోని మావినెల్లిలో కొనసాగుతున్న చెన్నబసవేశ్వర జాతర ఉత్సవాల్లో ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్ర మాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకుచేరుకున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌ను ఆలయకమిటీ బాధ్యులు శాలువాతో సత్కరించారు. జాతర ఉత్స వాలను పురస్కరించుకుని నిర్వహించిన కుస్తీపోటీలు యువతను ఆకట్టుకు న్నాయి. కుస్తీపోటీల్లో గెలుపొందిన మల్లయోధులకు నగదు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్, పిసిసి సభ్యులు శంకరయ్యస్వామి, యూత్ కాంగ్రెస్‌నాయకులు సాగర్‌శెట్కార్, మండలపార్టీఅధ్యక్షులుమాణిక్‌రావుపాటిల్, మాజీఎంపిటిసిసభ్యులు పండరీనాథ్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు

మన్నాన్ కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూర్, మార్చి 31, ప్రభాతవార్త:
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రమైన మనూర్‌లో బిఆర్ఎస్ నాయకులు మైనార్టీ సోదరులకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మనూర్‌లోని మన్నాన్ ఇంటికి మాజీ ఎమ్మెల్యే చేరుకుని మన్నాన్‌కు, కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ తెలిపారు. రంజాన్‌ను పురస్కరించుకుని ఇంటికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను మన్నాన్ శాలువాతో సత్కరించి శురకంభతో నోటిని తీపి చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విటల్‌రావు పాటిల్, నాయకులు నగేష్ సెట్, నాగేందర్‌రావు, లక్ష్మణ్ నాయక్, మల్లేష్, గాలిరెడ్డి, గడిల విఠల్, నర్సింలు తదితరులు ఉన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

-పాల్గొన్న చైర్మన్, మాజీ మంత్రి

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీమంత్రి

జహీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:
రంజాన్ వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ శివారులోని జాతీయ రహదారి పక్కలో గల ఈద్గాలో ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఆయా రాజకీయ పార్టీల నాయకులు, హిందువులు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలిపారు. ఈద్గా వద్దకు సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, టిఎస్ ఐడీసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్‌లు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జ్వాలాముఖి ఆలయంలో హోమాలు

ఎడ్లరేగతి తండాలో జ్వాలా ముఖి ఆలయం దృశ్యం

కంగ్టి, మార్చి 31, ప్రభాతవార్త:
మండలపరిధిలోని ఎడ్లరేగడి తండాలో జ్వాలాముఖి ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు, హోమాలు కొనసాగుతున్నాయి. ఆలయంలో సోమవారం ప్రారంభమైన ప్రత్యేక పూజలు మంగళవారం సైతం నిర్వహిస్తున్నట్లు ఆలయ పీఠాధిపతి మంగళ్‌చంద్‌మహారాజ్, పూజారి జోహార్‌మహారాజ్‌లు పేర్కొన్నారు. ప్రతిసంవత్సరం చైత్రమాసంలో ముందుగావచ్చే సోమవారం ఆలయంలో లోకకళ్యాణార్థరం పూజాకార్యక్రమాలు, హోమాలునిర్వహిస్తూ ఉంటామన్నారు. పూజాకార్యక్రమాలకు తండావాసులతోపాటు పరిసరతండాలనుంచి గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలిరామ్‌నాయకనతండావాసులు పాల్గొన్నారు.

ముస్లింలకు శివకుమార్ రంజాన్ శుభాకాంక్షలు

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:
జహీరాబాద్ పట్టణంలో జరిగిన రంజాన్ వేడుకల్లో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం లకు ఈద్ ముబారక్ తెలిపినవారిలో చైర్మన్ శివకుమార్‌తోపాటు మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, ఎమ్మెల్యే తనయుడు మిథున్‌రాజ్, ఝరాసంగం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, రాకేష్, నరేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, విజయ్‌రాథోడ్, నిఖిల్ తదితరులు ఉన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం



మాట్లాడుతున్న మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్

బెజ్జంకి, మార్చి 31, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలోభాగంగా రాజ్యాంగపరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర జెబిజెబిజెఎస్ కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల కో-అర్డినేటర్ మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర్యసమరయోధులను, రాజ్యాంగనిర్మాతలను అవమానించేలా కుట్రలు చేస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్రప్రభుత్వం ఇక్కడవిధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మకకార్యక్రమాలు తీసుకురావడం జరిగిం దన్నారు. బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజికవిప్లవం తీసుకువస్తుందన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదాన్ని క్షేత్రస్థాయిలో బలంగాతీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు ఒగ్గు దామోదర్, పులి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌కుమార్, శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్, రాములు, మల్లేశం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మరో 10యేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది

-మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు హన్మంతరావు

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు

సిద్దిపేట అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త:
అల్లాహ్ దయతో మరో 10యేండ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణతో కలిసి సిద్దిపేట పట్టణంలోని ఏక్బాల్‌మీనార్ వద్ద ముస్లింలతో కలిసి ప్రత్యేకప్రార్థనలుచేసి ముస్లింలకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణకాంగ్రెస్‌పార్టీ ఎం.డి. ఇమామ్(అత్తు) స్వగృహానికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. ముస్లిం మైనార్టీలను ఆర్థికంగా ముందుకు తీసుకరావడానికి సిఎం రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం తీసుకవచ్చారని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముస్లిం మైనార్టీ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనవెంట పార్టీనాయకులు ఉన్నారు.

మండలంలో ఘనంగా రంజాన్

నాగల్‌గిద్ద, మార్చి 31, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద సామూహికంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

శ్రీఉమాకేదారేశ్వరంలో 42వ వార్షికోత్సవాలు

శ్రీఉమాకేదారేశ్వరంలో 42వ వార్షికోత్సవాల దృశ్యం

పాపన్నపేట, మార్చి 31, ప్రభాతవార్త:
మండల పరిధిలోని నాగ్‌సాన్‌పల్లిలో కొలువున్న శ్రీఉమాకేదారేశ్వర క్షేత్రంలో 42వ వార్షిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవ పూజాకార్యక్రమాలకు శ్రీశ్రీమాధవానందసర్వస్వతిమహారాజ్ హాజరై ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజశేఖర్‌శర్మ ఉదయం ఆలంయలో పూజాకార్యక్రమాలు నిర్వహించి వార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికిచేరుకున్నభక్తులు 58మందితో శ్రీసత్యనారాయణస్వామివత్రాన్ని సామూహికంగా ఆచరిం చారు. వార్షికోత్సవ ఉత్సవాలకు గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రత్యేకపూజాకార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌శర్మ, భార్గవ్‌శర్మ, రాజశేఖర్ శర్మ, శ్యాంసుందర్‌శర్మ, రామ్‌శర్మ, సుమన్‌శర్మ, నర్సింలుగుప్తా, ఎర్రం రవీందర్, ఇంద్రసేనారెడ్డి, భూమయ్యసేట్, భూషణంసేట్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణఖర్చుల నిమిత్తం ఒకరోజు కూలీకి వెళ్లిన బిఆర్ఎస్ మహిళా మాజీ ప్రజాప్రతినిధులు

కూలీ పని చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

బెజ్జంకి, మార్చి 31, ప్రభాతవార్త:
వరంగల్ పట్టణంలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం మండల బిఆర్ఎస్ మహిళా మాజీ ప్రజాప్రతినిధలు, కార్యకర్తలు వినూత్నంగా ఒక్క రోజు కూలీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికిచెందిన రైతు ముక్కిస విజయ బాల్‌రెడ్డికి చెందిన మొక్కజొన్న చేనులో మొక్కజొన్నలను సేకరించేందుకు ఒకరోజు కూలీకివెళ్లారు. వచ్చిన డబ్బులను వరంగల్‌లోజరిగే మహాసభప్రయాణానికి వినియోగిస్తామని, బిఆర్ఎస్ శ్రేణులు ఒక్కరోజు కూలీపనితో ప్రయాణఖర్చులు సమకూర్చు కోవాలని సూచించారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిపి లింగాల నిర్మల, తాజా మాజీ జడ్పీటిసి కనగండ్ల కవిత, మహిళానాయకులు పాకాల పద్మారెడ్డి, ముక్కిస పద్మారెడ్డి, కచ్చు చంద్రకళ ఉన్నారు.

బాధిత కుటుంబీకులను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

నంగునూర్, మార్చి 31, ప్రభాతవార్త:
ఇటీవల అనారోగ్యంతో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి తండ్రి ఎడ్ల మల్లారెడ్డి మృతిచెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు సోమవారం మండలపరిధిలోని గట్ల మల్యాల గ్రామంలో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయనవెంట పార్టీనాయకులు జాప శ్రీకాంత్‌రెడ్డి, దువ్వల మల్లయ్య, అనగోని లింగంగౌడ్, పర్శరాములు, వీరనాయక్, పాలమాలకు పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

చిన్నశంకరంపేట, మార్చి 31, ప్రభాతవార్త:
రాష్ట్రంలోని గద్వాల్ జిల్లాలోని కెటిదొడ్డి మండలం ఇర్కుచెడుగ్రామంలో అంబేద్కర్‌విగ్రహంపై పెట్రోల్‌పోసి నిప్పంటించినదుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్‌సంఘం జిల్లా నాయకులు ముత్తిగల రామచంద్రం డిమాండ్‌చేశారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ఇర్కు చెడుగ్రామంలో అంబేద్కర్‌విగ్రహం ఏర్పాటుచేసేందుకు దళితనాయకులు ప్రయత్నంచేయగా పెట్టోద్దని మరో వర్గం ఘర్షణకు దిగగా కొంత మంది అంబేద్కర్‌విగ్రహానికి పెట్రోల్‌పోసి నిప్పంటించారని ఈఘటనలో ఎస్ఐ కు కూడ నిప్పంటుకొని గాయాలయ్యాయని, ఇదిదురదృష్టకర సంఘటన అని అన్నారు. ఈసంఘటనను ఖండిస్తున్నామని, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్‌చేశారు.

కృత్రిమమేధస్సుపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

పటాన్‌చెరు, మార్చి 31, ప్రభాతవార్త:
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో ఏప్రిల్ 34 తేదీలలో పర్యావరణహిత కృత్రిమమేధస్సు, పరిశ్రమలలో వినియోగం (గ్రీన్ ఏఐ 2025)పేరిట రెండురోజుల అంతర్జాతీయసదస్సును నిర్వహించనుంది. ఈప్రతిష్టాత్మక కార్యక్రమం పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు కృత్రిమమేధస్సు(ఏఐ), కమ్యూనికేషన్లు, ఇంజనీరింగ్, పారి శ్రామిక సాంకేతికతలో పురోగతులను సమీక్షించడానికి ఓవేదికగా ఉప యోగపడనుంది. గ్రీన్ ఏఐ2025 అత్యాధునిక పరిశోధన, వినూత్న పద్ధతులు, అభివృద్ధిచెందుతున్న సాంకేతికతల వాస్తవప్రపంచ అనువర్త నాలపై చర్చలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈసదస్సులో ఉత్తమ పరిశోధన పత్రం, ఉత్తమ విద్యార్థి పరిశోధన పత్రం, ఉత్తమ పరిశ్రమ పరిశోధన పత్రాలకు అవార్డులనిచ్చి సత్కరించడంతోపాటు ఎంపికచేసిన పరిశోధనాపత్రాలను స్ప్రింగర్ ప్రచురించనుంది. దక్షిణ కొరియా యోన్సే విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సంగ్‌బే చో, ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ బిభుదత్త సాహూ, ఒడిశాలోని ఫకీర్‌మోహన్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సచ్చిదానంద దేహూరి, అటోనెస్ట్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్యకార్యనిర్వహణాధికారి నెహ్రూబాబు ఈసమా వేశంలో ప్రముఖవక్తలుగా పాల్గొంటారు. స్పాట్ రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం